ANDHRAJYOTHI
ఆంధ్రజ్యోతి
Krishna
కృష్ణా
మంగళవారం 3-11-2009 16 పేజీలు

కమ్యూనిటీ స్కిల్స్ పెంచుకోవాలి

గుడ్లవల్లేరు, నవంబరు 2 (ఆన్‌లైన్): విద్యార్థినీ విద్యార్థులు కమ్యూనిటీ స్కిల్స్ పెంచుకోవడం, టెక్నాలజీలో కొత్త పరిణామాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడం అవసరమని డాక్టర్ కె రాజశేఖరరావు అన్నారు. సోమవారం సాయంత్రం శేషాద్రి నాలెడ్జి విలేజ్‌లోని జిఇసిలో ఐఈటీఈ స్టూడెంట్స్ ఫారమ్‌ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టూడెంట్ ఫోరమ్ వల్ల విద్యార్థులకు ఎప్పటికప్పుడు కొత్త సమాచారం తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఫోరమ్ ద్వారా నిర్వహించే సెమినార్లు ఐఈటీఈ న్యూస్ లెటర్‌లో ప్రచురిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జె ఎన్ టియు కాకినాడ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ లక్ష్మీ నారాయణ, జిఇసి రిజిస్ట్రార్ సిహెచ్ వెంకట్రామన్నలను ఫోరమ్ సభ్యులు సన్మానించారు.

ఐఈటీఈ స్టూడెంట్స్ ఫోరమ్‌ను జీఈసీలో ఆవిష్కరిస్తున్న రాజశేఖరరావు

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ఆర్‌కె రెడ్డి, అడిషనల్ ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరెడ్డి, ఐఈటీఈ విజయవాడ సెంటర్ చైర్మన్ డాక్టర్ ఎవిఎన్‌తిలక్, ఈసీఈ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి కామరాజు, ఐఎస్ఎఫ్ చైర్మన్ బి అనిల్, సెక్రటరీ డాక్టర్ జిఎన్ స్వామి, ఫ్యాకల్టీ అడ్వయిజర్ ప్రొఫెసర్ టి. వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Prof. M. Kamaraju.
Head, Dept. of ECE
Gudlavalleru Engineering College.